


**ఎమ్మెల్సీ సత్యం సమక్షంలో సిపిఐ(ఎం) మాజీ కార్యదర్శి నరసింహ సిపిఐలో చేరిక**


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

ఆదివారం | 18 జనవరి , 2026 | పేజీలు : 06


# మున్సి'పా(ల)'లిటీ ఎవరిని వరించేనో!

### రాత మార్చనున్న రిజర్వేషన్లు...

### ఆశావాహుల్లో రిజర్వేషన్ల బెంగ

**ప్రజాపక్షం/హాలియా:** మున్సిపాలిటీ లకు ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధపడ్డ రాష్ట్ర ప్రభుత్వం ఆదిశగా అడుగులు వేస్తూ క్షేత్రస్థాయిలో అధికారులను అందుకు సమాయత్తం చేస్తుంది.సాగర్ నియోజకవర్గం లో ఉన్న రెండు మున్సిపాలిటీలలో ఒకటి నందికొండ కాగా మరోటి హాలియా మున్సిపాలిటీ.ఈరెండు మున్సిపాలిటీలు కూడా గత ఐదేళ్ల క్రితం ఏర్పడినవే.కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలకు ఒకసారి మాత్రమే ఎన్నికలు నిర్వహించారు. హాలియా మున్సిపాలిటీ గతంలో జనరల్ స్థానానికి రిజర్వ్ కాగా నందికొండ మున్సిపాలిటీ జనరల్ మహిళకు రిజర్వు అయ్యాయి.మొదటిసారి ఎన్నికలు జరిగినా ఈమున్సిపాలిటీలను అప్పటి అధికార బీఆర్ఎస్ పార్టీని కైవసం చేసుకుంది.రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలకు పాలనా గడువు ముగిసి ఈనెలతో ఏడాది పూర్తవుతుంది.నిన్న మొన్నటి వరకు మే నెలలో పుర ఎన్నికలు జరుగుతాయని ఆశించిన ఆశావాహులకు రాష్ట్ర ప్రభుత్వం ఆకస్మికంగా మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం ఒకింత ఆశ్చర్యానికి గురి చేసింది. మున్సిపల్ ఎన్నికల బరిలో దిగేందుకు




సిద్ధపడుతున్న ఆశావాహుల బెంగ అంతా రిజర్వేషన్లపైనే ఉంది.గ్రామ పంచాయతీలకు జరిగినట్లుగానే మున్సిపల్ ఎన్నికలకు కూడా 50 శాతం రిజర్వేషన్లు వర్తిస్తాయని ఆశావాహులు లెక్కలేస్తున్నారు.ఈక్రమంలో హాలియా, సాగర్ మున్సిపాలిటీలను కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్ పార్టీ అప్పుడే కసరత్తు ప్రారంభించింది. దీంతోపాటు ప్రతిపక్ష పార్టీ ఐన బీఆర్ఎస్ కూడా మున్సిపాలిటీలలో పోటీపడే నాయకుల కోసం అన్వేషణ ప్రారంభించి రెండు మున్సిపాలిటీలను కైవసం చేసుకుని తమ సత్తా చాటాలని చూస్తుంది. మున్సిపల్ ఎన్నికలు ప్రతిపక్ష పార్టీకి చావో రేవో కాగా అధికార పార్టీకి సవాల్ కానున్నాయి. ఇరు పార్టీలు కూడా గెలుపు గుర్రాల కోసం క్షేత్రస్థాయిలో అభ్యర్థుల బయోడేటాలను పరిశీలిస్తుంది. ప్రధానంగా రిజర్వేషన్ ల ఆధారంగానే అభ్యర్థుల ఎంపిక ఉంటుందనేది అధినాయకత్వం చెబుతున్న మాట.పార్టీలకు గెలుపే ముఖ్యమనే భావన ఉండడంతో పార్టీకి పని చేసిన కార్యకర్తలకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలుస్తుంది. హాలియా మున్సిపాలిటీలో 12 వార్డులు ఉన్నాయి.గతంలో ఈ మున్సిపాలిటీలో భాగమైన ఇబ్రహీంపేట గ్రామాన్ని మున్సిపాలిటీ నుంచి వేరుచేసి ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేశారు. 12 వార్డులకు 12 వేల పై మాత్రమే ఓటర్లు ఉండడంతో ఒక్కొక్క వార్డుకు సుమారు వెయ్యి ఓట్లు రానున్నాయి.మొన్న జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో డబ్బు,మద్యం ఏరులై పారిన సంగతి తెలిసిందే.ఈ ఎన్నికల్లో కూడా పోటీ చేసే అభ్యర్థులు దానికి సిద్ధపడే బరిలో దిగేందుకు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం.హాలియా మున్సిపాలిటీని పాలించేదెవరో అనే ఆసక్తికర అంశం రిజర్వేషన్లపైనే ఆధారపడి ఉండటంతో ఆశావాహులు పార్టీ అధినాయకత్వంతో ముమ్మరంగా చర్చలు చేస్తున్నారు. ఏదేమైనా పార్టీ అధికారంలో ఉన్నప్పుడే ప్రజాప్రతినిధులుగా రాజ్యమేలాలని ఆశావాహులు ఎదురుచూస్తున్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో రిజర్వేషన్లు ఖరారు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రాష్ట్రంలోని మున్సిపల్ ఎన్నికలు2026లో భాగంగా మున్సిపల్ కార్పోరేషన్ మేయర్, మున్సిపల్ ఛైర్మన్ల రిజర్వేషన్లను శనివారం ఖరారు చేశారు. మిర్యాలగూడ మున్సిపల్ ఛైర్మన్‌గా జనరల్ మహిళకు కేటాయిస్తూ రిజర్వేషన్ ఖరారు చేశారు. అదేవిధంగా మున్సిపాలిటీలోని 48వ వార్డులకు రిజర్వేషన్ ఖరారు చేశారు. 1వ వార్డు బీసీ మహిళ, 2వ వార్డు జనరల్ మహిళ, 3వ వార్డు జనరల్ మహిళ, 4వ వార్డు జనరల్, 5వ వార్డు ఎస్టీ మహిళ, 6వ వార్డు ఎస్టీ జనరల్, 7వ వార్డు జనరల్ మహిళ, 8వ వార్డు జనరల్, 9వ వార్డు ఎస్సీ జనరల్, 10వ వార్డు బీసీ మహిళ, 11వ వార్డు ఎస్సీ జనరల్, 12వ వార్డు జనరల్ మహిళ, 13వ వార్డు




జనరల్, 14వ వార్డు జనరల్, 15వ వార్డు ఎస్సీ మహిళ, 16వ వార్డు ఎస్సీ మహిళ, 17వ వార్డు జనరల్ మహిళ, 18వ వార్డు ఎస్సీ జనరల్, 19వ వార్డు బీసీ జనరల్, 20వ వార్డు జనరల్ మహిళ, 21వ వార్డు బీసీ మహిళ, 22వ వార్డు బీసీ జనరల్, 23వ వార్డు బీసీ జనరల్, 24వ వార్డు బీసీ మహిళ, 25వ వార్డు ఎస్టీ జనరల్, 26వ వార్డు బీసీ జనరల్, 27వ వార్డు జనరల్ మహిళ, 28వ వార్డు జనరల్, 29వ వార్డు జనరల్, 30వ వార్డు బీసీ మహిళ, 31వ వార్డు బీసీ మహిళ, 32వ వార్డు జనరల్, 33వ వార్డు జనరల్ మహిళ, 34వ వార్డు జనరల్ మహిళ, 35వ వార్డు జనరల్, 36వ వార్డు బీసీ మహిళ, 37వ వార్డు బీసీ జనరల్, 38వ వార్డు జనరల్ మహిళ, 39వ వార్డు జనరల్, 40వ వార్డు జనరల్, 41వ వార్డు జనరల్ మహిళ, 42వ వార్డు బీసీ మహిళ, 43వ వార్డు జనరల్ మహిళ, 44వ వార్డు జనరల్, 45వ వార్డు బీసీ జనరల్, 46వ వార్డు బీసీ జనరల్,47వ వార్డు బీసీ జనరల్, 48వ వార్డు జనరల్ మహిళకు రిజర్వ్ అయినట్లు అధికారులు పేర్కొన్నారు.

## గవర్నర్ సభ స్థలాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

**ప్రజాపక్షం/కోదాడ:** త్వరలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సూర్యాపేట జిల్లా కోదాడలోని కెఆర్ఆర్ డిగ్రీ కళాశాల స్థలంలో నిర్మించనున్న నూతన నవోదయ స్కూల్ నూతన భవన నిర్మాణ శంకుస్థాపన ప్రదేశాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ నవోదయ స్కూల్ భవనం నిర్మాణానికి శంకుస్థాపన సందర్భంగా అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేయాలని అదేశించారు. అప్రోచ్ రోడ్డు వేయాలని, శిలాఫలకం తయారు చేయించి అమర్చాలని, స్టేజీ, శామియనాలు, ప్రోటోకాల్ ఏర్పాట్లు, గ్రౌండ్ చదును చేయించాలని, దుమ్ము లేవకుండా వాటర్ స్ప్రే చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఆర్డీవో సూర్యానారాయణ, ఇన్‌ఛార్జి డిఆర్‌డిఎ పిడి శిరీష, డిపివో యాదగిరి, డిఎస్‌వో మోహన్‌బాబు, తహసిల్దార్ వాజీద్‌అలీ, మండల విద్యాధికారి సలీంషరీఫ్, అర్ అండ్‌బి అధికారులు, విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.





## రూ.2.25 కోట్లతో చింతల్ పార్కుల అభివృద్ధికి శంకుస్థాపన

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 18.7 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర రోడ్లు భవనాల సినిమాటోగ్రఫీ,శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం నల్లగొండ పట్టణంలోని 48 వ వార్డు చింతల్ పార్కులో 2.25 కోట్లతో చింతల్ పార్క్ రాంనగర్ పార్క్, మామిల్లగూడెం పార్క్, రాజీవ్ పార్కుల,అభివృద్ధి పనులకు 1,50 కోట్లతో ఎన్‌జి కాలేజీ నుండి రామగిరి వరకు రహదారి విస్తరణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ కావటం వ ల్ల కేంద్రం నుండి నేరుగా నిధులు తెచ్చేందుకు అవకాశం ఉందన్నారు.25 నెలల్లోనే కార్పొరేషన్ తీసుకువచ్చానని గతంలో కన్నా ఇంకా వేగంగా నల్లగొండలో అభివృద్ధి చేసుకోవడానికి ఆస్కారం ఉందన్నారు.హైదరాబాద్‌లా నల్లగొండలో అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ రోడ్లు,సెంట్రల్ లైటింగ్ తో పాటు,700 కోట్లతో ఓఆర్ఆర్ నిర్మాణం పనులు నడుస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి ,మాజీ జెడ్పిటిసి గుమ్మల మోహన్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఆఫీజ్ ఖాన్,కాంగ్రెస్ నాయకులు నాల్ల వెంకటేశ్వర్లు,పారేపల్లి శ్రీనివాస్,బోనగిరి ప్రభాకర్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

**ప్రజాపక్షం/యాదాద్రి :** కలెక్టరేట్ మినీ మీటింగ్ హాలులో జిల్లాలో రోడ్డు భద్రతా పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా రోడ్డు ప్రమాదంలో మరణాల సంఖ్య తగ్గిందని, గత సంవత్సరంలో రోడ్డు ప్రమాదాల వలన మరణించిన వారి సంఖ్య 204, ఉండగా ఈ సంవత్సరం రోడ్డు ప్రమాదాల వలన 174 మంది మాత్రమే చనిపోవడం జరిగిందన్నారు. యాక్సిడెంట్ రోడ్డు ప్రమాదాల నివారణకు మరిన్ని పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గత సమావేశంలో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టారు, జిల్లాలో ఎన్ని బ్లాక్ స్పాట్స్ ఉన్నాయి. వాటి పై తీసుకున్న చర్యలు ఏమిటని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్‌లను గుర్తించి రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టం జరగకుండా రక్షణ నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాద ప్రదేశాలలో సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏఎస్పీ రాహుల్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువగా ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్లను గురించి వివరించారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ ఏసిపి ప్రభాకర్ రెడ్డి, ట్రాన్స్పోర్ట్ అధికారి సాయి కృష్ణ, రోడ్డు భవనాల శాఖ అధికారి సరిత, ఆర్‌టిఏ నర్సింహా, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





## సిపిఐ వందేళ్ల ముగింపు సభ విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాల ముగింపు సభను విజయవంతం చేయాలని సిపిఐ నాయకులు లక్ష్మీ నరసయ్య కోరారు. మండలంలోని రహీంఖాన్ పేట గ్రామంలో సభ్యత్వం నమోదు కార్యక్రమంలో మాట్లాడుతూ సిపిఐ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తుందని, ప్రజల కోసమే పని చేస్తుందన్నారు. రహీంఖాన్ పేట గ్రామంలో యువకులు పాషి కంటి లక్ష్మీ నరసయ్య ఆధ్వర్యంలో రాపోలు కనకయ్య, కలవల సతీష్ సిపిఐలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు కల్వల నరసయ్య, శాఖ కార్యదర్శి తార్లపల్లి నరసయ్య, రాములు పాల్గొన్నారు.

## రామారావు 30వ వర్ధంతి

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం ):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి మెయిన్ రోడ్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద జరుగుతున్నట్లు పార్టీ అధ్యక్షులు బొబ్బల పద్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి సామ కృష్ణారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆలేరు నియోజకవర్గం ఇన్చార్జ్ రేగు బాల నరసయ్య విచ్చేస్తున్నారని కావున తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.

## డివిజన్‌ల స్థాయిలో టాలెంట్ టెస్ట్



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** డీఈవో బొల్లారం భిక్షపతి ఆదేశానుసారం జిల్లాలోని మూడు డివిజన్లలో సాంఘీక శాస్త్ర ప్రతిభా పాటవ పరీక్షను నిర్వహిస్తున్నట్లు సాంఘీక శాస్త్ర ఫోరం జిల్లా అధ్యక్షుడు నల్లమేకల వెంకయ్య, ప్రధాన కార్యదర్శి పొట్లపల్లి కోటయ్యలు తెలిపారు. ప్రతిభాపాటవ పరీక్షను మిర్యాలగూడ డివిజన్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బకల్‌వాడలో, దేవరకొండ డివిజన్‌లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈనెల 21న నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు తంగెళ్ల శ్రీనివాస్‌రెడ్డి, మంజుల, వంగాల ప్రభాకర్‌రెడ్డి, కిరణ్, రహీం, సత్యనారాయణ, లింగయ్య పాల్గొన్నారు.

## మొక్కల పెంపకం పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/మునగాల:** మండల పరిధిలోని నర్సింహపురం గ్రామంలో హరితహారం నర్సరీ మొక్కల పెంపకం పనులను శనివారం సర్పంచ్ వేమూరి సత్యనారాయణ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే, ప్రజలకు, గ్రామాలకు ఉపయోగపడే ఏ పనికైనా పూర్తిస్థాయిలో విధులు నిర్వహించి పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పచ్చిపాల వెంకటేశ్వర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ సిహెచ్ ముత్తయ్య, ఉపాధి హామీ కూలీలు, సేవకులు పాల్గొన్నారు.



# రిజర్వేషన్ల విషయంలో బిసిలకు అన్యాయం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రిజర్వేషన్ల విషయంలో బీసీలకు అన్యాయం జరిగిందని, మిర్యాలగూడ మున్సిపల్ ఛైర్మన్‌గా బీసీ మహిళకు అవకాశం కల్పించాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. శనివారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ రిజర్వేషన్ల విషయంలో బీసీలకు అన్యాయం జరిగిందని బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి 32శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలు జరపడం బాధాకరమని అన్నారు. మిర్యాలగూడ మున్సిపల్ ఛైర్మన్‌గా జనరల్ మహిళలకు రిజర్వ్ అయినందున బీసీ మహిళకు అవకాశం కల్పించాలని అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా అందరు అగ్ర కులానికి చెందినవారే ఉన్నారని, ప్రస్తుతం కూడా అగ్ర కులానికి చెందిన వారే ఉన్నారని, ప్రస్తుతం కూడా అగ్ర కులానికి చెందినవారే ఉన్నారని, ప్రస్తుతం కూడా అగ్రకులానికి చెందిన వారే ఉన్నారు కాబట్టి జనాభా దామాషా ప్రకారం అన్ని రాజకీయ పార్టీలు సామాజిక న్యాయం పాటించి మిర్యాలగూడ మున్సిపల్ ఛైర్మన్‌గా బీసీ మహిళకే కేటాయించాలన్నారు. అంతేకాకుండా జనరల్ స్థానంలో కూడా బీసీలకు కౌన్సిలర్లుగా అవకాశం కల్పించి రాజకీయంగా ప్రోత్సహించాల్సిన బాధ్యత ఈ పార్టీలదేనన్నార. పార్టీలకతీతంగా బీసీల ఓట్లు బీసీలకే వేసుకోని మున్సిపల్ ఎన్నికల్లో బీసీల సత్తా చాటాలని లింగంగౌడ్ పిలుపునిచ్చారు.

# విపంచి ఫౌండేషన్‌కు పుస్తకాల అందజేత



**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన అనుముల శ్రీనివాసులు విపంచి ఫౌండేషన్‌కు మద్దతు తెలిపారు ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం కార్యదర్శి డాక్టర్ రావి శారద. 'స్టార్ట్ లైబ్రరీ, సేవ్ లైబ్రరీ' పేరుతో గ్రంథాలయాలను కాపాడాలన్న లక్ష్యంతో పనిచేస్తున్న శ్రీనివాసులును ఆమె అభినందిస్తూ వారి సంఘం తరపున 1235 పుస్తకాలను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని గ్రామాలలో గ్రంథాలయాలను నెలకొల్పాలన్న లక్ష్యంతో ముందుకెలుతున్న విపంచి ఫౌండేషన్ వారికి తమ సంఘం ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. అతను చేపట్టిన ఉద్యమానికి ప్రభుత్వం కూడా సహకారాన్ని అందించాలని ఆమె సూచించారు. గ్రంథాలయాలకు వెళ్ళే పాఠకుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుందని, గ్రంథాలయాలకు పుస్తక పుష్టికి కల్పించి ప్రోత్సహించాలని శారద అన్నారు. ఈ కార్యక్రమంలో అనుమల శ్రీనివాసులుతో పాటు సంఘం మేనేజర్ ఆర్ శివరామకృష్ణ, గ్రంథ పాలకురాలు బి అనిత తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి పేదవారికీ ఇల్లు ఇవ్వాలి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్ పట్టణంలోని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ శిల్పకళ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అనుబంధ సంఘం హుజూర్‌నగర్ పట్టణ కమిటి ఆధ్వర్యంలో శనివారం తహసిల్దార్ కవితకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు సూర్యాపేట జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్కా సోమయ్యగౌడ్ మాట్లాడుతూ ఫణిగిరి (సీతరామస్వామి) గుట్ట వద్ద ఉన్న ఇళ్లను అర్హులైన నిజమైన పేదవారికి కేటాయించాలని, గతంలో అనేక దరఖాస్తులు సమర్పించినప్పటికీ గత ప్రభుత్వం అధికార యంత్రాంగం పట్టించుకోలేదని, ఇకనైనా జాబితాను పునఃపరిశీలించి అనర్హులను జాబితాలో చేర్చకుండా అర్హులకు మాత్రమే ఇళ్లు ఇవ్వాలని తహసిల్దార్‌ను కోరారు. దళారి వ్యవస్థ ఎదురైతే వెంటనే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కొమ్రాజు, పల్లపు రామకృష్ణ, నకిరేకంటి అంజయ్య, కంచుపాటి రాంబాబు, ఉప్పతల వెంకన్న, ఉప్పతల నరేష్, రామకృష్ణ, షేక్ నాగుల్‌మీరా, కలకొండ వీరస్వామి, జెట్టి రాములు, పద్మ, వేముల నాగమ్మ, నాగేంద్రబాబు, యానం శ్రీను పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి



**ప్రజాపక్షం/యాదాద్రి :** గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మరియు రెవెన్యూ అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం తన ఛాంబర్‌లో అన్ని శాఖల అధికారులతో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల నిర్వహణ ఏర్పాట్ల పైవిధ శాఖ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి సమీక్షించారు. ఆయా శాఖల వారీగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో శోభారాణి, జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, భువనగిరి ఆర్డీఓ కృష్ణా రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామలింగం, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ అధికారి జగన్మోహన్ ప్రసాద్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## భరతగడ్డపై సిపిఐకి ఘన చరిత్ర

**ప్రజాపక్షం/రామన్నపేట :** ఖమ్మం జిల్లాలో ఆదివారం జరగబోయే భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను జయప్రదం చేయాలని రామన్నపేట సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల పక్షాన రాజీలేని పోరాటం చేసే పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని, పోరాటం చేసే వాడిదే ఎర్రజెండా అని, సిపిఐ పార్టీ భారతదేశ శతాబ్ది కాలంలో ఎన్నో పోరాటాలు నిర్వహించి కార్మిక విద్యార్థి రైతు మహిళా తదితర ప్రజాసంఘాలను నిర్మించి వెట్టిచాకిరి విముక్తి కొరకు కార్మికులను, కర్షకులను దోపిడి నుండి విముక్తి చేయడానికి రాజీలేని పోరాటాలు నిర్వహించిందన్నారు. ఈ కార్యక్రమంలోఊట్కూరి భగవంత, గంగాపురం వెంకటయ్య, బాలగోని మల్లయ్య, శివరాత్రి సమయ్య, వీరమల్ల ముత్తయ్య, ఊట్కూరి కృష్ణ, సిహెచ్ మల్లేశం, గాలయ్య, రమేష్, కడయ్య పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో సాగునీటికి నీళ్ళు



**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** రైతులకు యాసంగిలో సాగునీటి ఇబ్బందులు లేకుండా శ్రీరాంసాగర్ జలాలతో చెక్ డాంలు నింపుతున్నామని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శనివారం సాయంత్రం బిక్కేరువాగుపై ధర్మారం చెక్ డాం శ్రీరాంసాగర్ జలాలతో నిండి అలుగుపోస్తుండడాన్ని రైతులతో కలిసి సందర్శించి చూసి సంతోషం వ్యక్తం చేశారు. రైతులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల కష్టాలు తెలుసు కాబట్టే చెక్ డాంలు నింపేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. రైతులు ఎమ్మెల్యే సామేలుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు ధర్మారం సర్పంచ్ మేకల మేరీ ఆనంద్, ఉపసర్పంచ్ కత్తుల నరేష్, రైతులు ఏర్వ విజయ్ కుమార్ రెడ్డి, బొమ్మగాని లక్ష్మయ్య, కత్తుల గంగయ్య, లాదినేని పూర్ణచందర్, దాసరి బిక్షం, తాడోజు లక్ష్మణాచారి, నీలగిరి శ్రీనివాస్ ఉన్నారు.

## గుండ్రాంపల్లిలో కోతుల పట్టివేత



**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యను నెరవేరుస్తున్నారు గ్రామ సర్పంచ్ బత్తుల లక్ష్మి ప్రసన్న నర్సింహ్మా. గ్రామ ప్రజలు అను నిత్యం కోతుల కారణంగా అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల సందర్భంగా సర్పంచ్‌గా పోటీ చేసిన లక్ష్మి ప్రసన్న తనను గెలిపిస్తే కోతుల సమస్య నుండి ప్రజలను గట్టెక్కిస్తానని వాగ్దానం చేశారు. దీని ప్రకారం గత మూడు రోజులుగా గ్రామంలో విడతల వారిగా కోతుల పట్టివేత కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టిన కోతులను వార్డు సభ్యుల, సిబ్బంది సహకారంతో రాచకొండ అడవులలో వదిలేసి వ స్తున్నారు. గ్రామంలో ఉన్న అన్ని కోతులను పట్టివేసి వాటి వల్ల ప్రజలకు కలుగుతున్న అసౌకర్యాన్ని నివారిస్తామని ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మి ప్రసన్న 'ప్రజాపక్షం' ప్రతినిధికి తెలియజేశారు.

## చాడ గౌడ సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాస్

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** చాడ గౌడ సంఘం నూతన అధ్యక్షునిగా ఈరగాని శ్రీనివాస్ గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా శవ్వ సత్యనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా గొల్లపల్లి వెంకటయ్య గౌడ్, కోశాధికారిగా సీస మంగయ్య గౌడ్, కార్యవర్గ సభ్యులుగా కూరల మురళి గౌడ్, కంకటి వెంకటేష్ గౌడ్, నరసింహ గౌడ్, పెల్లిమేలే భూమయ్య గౌడ్‌లను ఎన్నుకున్నారు. అనంతరం గౌడ సంఘం నాయకులు శాలువాలతో సన్మానించారు.



## యూనిఫాం పంపిణీ

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మండల పరిధిలోని పొను గోడు గ్రామంలోని పల్లె దావాఖానాలో ఆశా వర్కర్లుగా విధులు నిర్వహిస్తున్న వారికి గ్రామసర్పంచ్ కటికం వేణు, ఉప సర్పంచ్ జోగు అరవింద్‌రెడ్డి లు శనివారం యూనిఫాం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఇంటికి ఆశా వర్కర్లు తిరుగుతూ గ్రామంలో ఏ ఒక్కరికి ఎలాంటి వ్యాధులు సోకకుండా ఆరోగ్యసేవ చేస్తున్న వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఎంఎల్‌హెచ్‌పి కె.రవళి, ఎఎన్ఎంలు సునిత, రజియాబేగం, మేల్ అసిస్టెంట్ కోన శ్రీనివాస్, పల్లె దవాఖాన ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధిక సంఖ్యలో తరలిరావాలి

**ప్రజాపక్షం/మునగాల:** నేడు ఖమ్మం సభకు సిపిఐ నాయకులు, కార్యకర్తలు, రైతులు, కర్షకులు, కార్మి కులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయా లని సిపిఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేక రులతో మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ పుట్టి నేటికి 100 సంవత్సరాల చరిత్రలో పేద ప్రజలకు అండగా కమ్యూనిస్టు పార్టీ తప్ప ఏ పార్టీ న్యాయం చేయలేదని అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగే బహిరంగ సభకు మండలంలోని సిపిఐ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు, కర్షకులు, రైస్‌మిల్లు హమా లీలు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## గ్రామ అభివృద్దే ధ్యేయం



**ప్రజాపక్షం/మునగాల:** గ్రామం అభివృద్ధి చేయడమే నా ధ్యేయమని గ్రామ సర్పంచ్ చల్లా గురవయ్య అన్నారు. శనివారం మండలంలోని బరాఖత్‌గూడెం గ్రామంలోని శ్రీనివాసనగర్, ఇందిరమ్మ కాలనిలో వీధులలో పేరుకుపోయిన చెత్తను, కంపచెట్లను జెసిబి సాయంతో శుభ్రం చేయించారు. త్వరలో ఈ కాలనీలో సిసిరోడ్లు, డ్రైనేజీ పనులకు శ్రీకారం చుట్టడమే నా కర్త వ్యమని అన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్య దర్శి దేవరం శ్వేత, నాయకులు రాయిరాల సుమన్, పవన్‌నాయక్, సురేష్‌నాయక్ పాల్గొన్నారు.

## హెల్మెట్ తప్పనిసరి

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** వాహనదారులు హెల్మెట్ వాడకాన్ని తప్పనిసరిగా అలవాటు చేసుకోవాలని కొండమల్లేపల్లి ఎస్ఐ అజ్మీరా రమేష్ అన్నారు. కేశ్య తండా గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహించిన గ్రా మస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన టీంలకు ఆయన సర్పంచ్ రమావత్ రాజునాయక్‌తో కలిసి బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి అంబా భవాని క్రికెట్ జట్టుకు రమావత్ తిరుపతినా యక్ రూ. 20వేలు, ద్వితీయ బహుమతి అవేంజర్స్ జట్టుకు సర్పంచ్ రమావత్ రాజునాయక్ రూ. 10వేల నగదును అందజేశారు.



# గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు



**ప్రజాపక్షం/రామన్నపేట :** మండలంలోని వెల్లంకి గ్రామంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత ఆచార్య కూరెళ్ల విఠలాచార్య ఏర్పాటు చేసిన లైబ్రరీని యాదాద్రి భువ నగిరి జిల్లా భూదాన్ పోచంపల్లికి చెందిన లీడేల్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు సోమవారం సంద ర్శించారు. వెల్లంకి గ్రామానికి చెందిన కర్నాటి ఎద్యు కేషన్ సొసైటీ చైర్మన్ కర్నాటి శ్రవణ్ కుమార్ విఠలా చార్యను శాలువాతో సన్మానించి గ్రంథాలయం కోసం పుస్తకాలను, వెంకటేశ్వర స్వామి ప్రతిమను బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగ విఠలా చార్య మాట్లాడుతూ గ్రంథాలయాలు, విద్యాలయా లు విజ్ఞాన భాండాగారాలని పుస్తకాలు ఉన్నచోటన దేవతలు ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో కర్నాటి ఎద్యుకేషన్ సొసైటీ ఉపాధ్యక్షులు కర్నాటి మహదేవ్, కర్నాటి నరసింహ, గంజి భాస్కర్, లైబ్రేరియన్ స్వామి, వనం శిరీష, స్కూలు ప్రిన్సిపాల్ కాశీనాథ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వాహనం నడుపుతూ ఫోన్ మాట్లాడకూడదు



**ప్రజాపక్షం/కోదాడ:** వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ మాట్లాడకూడదని, ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెంట్ ధరించాలని కోదాడ మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ షేక్ జిలానీ అన్నారు. శనివారం కోదాడలో రోడ్డు భద్రతపై బైక్ ర్యాలీని ఎంవిఐ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ పట్టణంలో రోడ్డు ప్రమాఆదలను తగ్గించడమే లక్ష్యంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో బైకు ర్యాలీ నిర్వహించినట్లు తెలి పారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివే గంగా ప్రయాణించడం వంటి అలవాట్లు ప్రమాదా లకు ప్రధాన కారణాలుగా మారుతున్నాయని అన్నారు. అనంతరం బైకు ర్యాలీ కోదాడ పట్టణం లోని ప్రధాన రహదారుల గుండా సాగి ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ ర్యాలీలో ద్విచ క్రవాహనదారులు డ్రైవింగ్‌లో సెల్‌ఫోన్ వినియోగం వద్దు... హెల్మెంట్‌తోనే భద్రత వంటి నినాదాలతో ప్రజలను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో అసి స్టెంట్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ జిఆర్ చరణ్, రవాణశాఖ సిబ్బంది, యువత పాల్గొన్నారు.

# ఓడిపోయినా అభివృద్ధి పనులకు కృషి చేస్తా



**ప్రజాపక్షం/మునగాల:** ఓడిపోయిన నేను మాత్రం బాధపడటం లేదని, తన సొంత డబ్బుతో గ్రామాభి వృద్ధి పనులకు కృషి చేస్తానని కాబోయే కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు, ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థి ఉప్పుల నాగిరెడ్డి అన్నారు. శనివారం మండల పరిధి లోని బరాఖత్‌గూడెం గ్రామంలోని 10, 11, 12 వార్డులలో తన సొంత డబ్బుతో వీధులన్ని జెసిబితో శుభ్రంగా చేపించి, వీధికి చుట్టుపక్కల ఉన్న కంపచె ట్లను తొలగించారు. అంతే కాకుండా ఇటీవల కాలంలో మృతి చెందిన కుటుంబాలకు బియ్యం, మరణించిన వ్యక్తికి రావాల్సిన సిఎం రిలీఫ్ ఫండ్ నిధులు ఇప్పిస్తానని కుటుంబానికి బరోసా ఇచ్చారు. ఇందిరమ్మ కాలనీలోరోడ్డు అధ్వాన్నంగా ఉండ టంతో వాటిని శుభ్రం చేయించారు. ఈ కార్యక్ర మంలో బోనాల సమత శ్రీధర్, మూకర పోలేరమ్మ, రాయి వీరబాబు, మూకర వీరయ్య పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు నల్లగొం డలో కలెక్టర్ చంద్రశేఖర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పలువురు బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఇందరిమ్మ ఇండ్లు ఇస్తామంటూ మోస పూరిత ప్రకటనలు చేస్తున్నారని, బార్ కోడ్‌తో కూడిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తు ఫారాలను సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ చేతుల మీదుగా విడుదల చేయిం చారన్నారు. రాష్ట్రంలో మరెక్కడా లేని విధంగా నియో జకవర్గంలో హడావుడి చేసి దరఖాస్తు ఫారాలను కాంగ్రెస్ పార్టీ నాయకులతో పంపిని చేయించారని, పూర్తి చేసిన దరఖాస్తులను స్వీకరించారన్నారు. గతంలో ప్రజాపాలన పేరుతో స్వీకరించిన దరఖాస్తు లను పక్కన పెట్టి, మరలా దరఖాస్తులను స్వీకరిం చడం తగదన్నారు. ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారాలను అధికారులు మద్దతిస్తున్నారని ఆరోపించారు. ఎలాంటి గెజిట్, సర్క్యులర్ లేకుండా సొంత ప్రకటన చేసి ప్రజలను మోసం చేస్తున్న విష యమై ఆరా తీసి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో బీజేపీ నాయకులు చిలుకూరు శ్యాం, పెద్దబోయిన వెంకటే శ్వర్లు, బంటు గిరి, బీఆర్ఎస్ నాయకులు పిన్నబో యిన శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/నకిరేకల్ :** నకిరేకల్ మున్సిపాలిటీ చీమల గడ్డ అంబేద్కర్ కాలనీలో నిరుపేద కుటుంబా నికి చెందిన రింగు రామనర్సమ్మ మృతి చెందారు. మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ మృతదేహానికి నివాళులర్పించి దహన సంస్కారాలకు రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు.



## చివరి దశలో ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేసుకోవాలి

**ప్రజాపక్షం/యాదాద్రి :** చివరి దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం భువనగిరి మండలం హనుమపురం గ్రామంలో పూర్తి అయినా ఇందిరమ్మ ఇంటిని సంద ర్శించారు. గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల పనులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లబ్ధిదారు లతో మాట్లాడుతూ వివిధ దశలో పూర్తయిన వరకు డబ్బులు జమ అయ్యాయా అని అడిగి తెలుసుకున్నారు. మిగిలి ఉన్న పనులు కూడా త్వరగా పూర్తి చేసుకోవాలని తెలిపారు. లబ్ధిదారుల ఇంటి లోని స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో జెండా ఎగురవేస్తాం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మున్సిపల్ ఎన్నికల్లో ఉమ్మడి నల్ల గొండ జిల్లా వ్యాప్తంగా సింహం గుర్తు జెండా ఎగురవేస్తామని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా ఇన్‌చార్జి పరంగి రాము ధీమా వ్యక్తం చేశారు. శనివారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్థాపించిన పార్టీ ఎంతో మంది రాజకీయ నాయకలకు, రాజకీయ పునర్జన్మని చ్చిందన్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలకు సంబంధించిన టికెట్ ఆశించి రాని వారికి తమ పార్టీని సంప్రదిస్తే బి ఫామ్ ఇస్తుంద న్నారు. 100 నుంచి 150 స్థానాల్లో పోటీ చేసేందుకు కార్యాచరణ రూపొందించామన్నారు. సమావేశంలో నాయకులు బాబా, నాగ రాజు, భాస్కర్, సుధాకర్, మధు తదితరులు పాల్గొన్నారు.

## సిసిరోడ్డు తవ్వారు..వదిలేశారు!



**ప్రజాపక్షం/నకిరేకల్ :** ప్రభుత్వం అమృత్ పథకం కింద ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షితమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో నకిరేకల్ పట్టణంలో చేపట్టిన పనులు ప్రజలకు ఇబ్బం దిగా మారాయి.మూసీ రోడ్డులో గీతా మందిరం వైపు వెళ్లే ప్రధాన రహదారిపై సిసి రోడ్డును తవ్వి,పైప్‌లైన్ పనులు చేపట్టకుండానే గత రెండు నెలలుగా అలాగే వదిలేశారు.ఈ రహదారి వెంట గీతా మందిరం, ఫంక్షన్ హాల్,గౌతమి స్కూల్,ఆర్యవైశ్య భవనం ఉండ టంతో పాటు కాలనీకి ఇదే ప్రధాన మార్గం. గుడికి,కాలనీకి, స్కూల్‌కు వెళ్లే విద్యార్థులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డంతా గోతులు, రాళ్లు, చెదిరిపోయిన కాంక్రీట్ ముక్కలతో నిండి పోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. పి ల్లలు,వృద్ధులు,మహిళలు ప్రమాద భయంలో ప్రయాణించాల్సి వస్తోంది.కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ లోపమే కార ణమని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై సంబంధిత అధికారిని,కాంట్రాక్టర్ ను వివరణ కోరగా,పనుల్లో జాప్యం జరి గింది వాస్తవం.సోమవారం నుంచి పైప్‌లైన్ పనులు ప్రారంభించి సిసి రోడ్డు మరమ్మతులు చేపడతామని తెలిపారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/నకిరేకల్ :** పట్టణంలోని ఎన్ఆర్ భవ నంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నకిరేకల్ మండల కమిటీ ఆధ్వ ర్యంలో ముద్రించిన 2026 నూతన క్యాలెండర్‌నుఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆసంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్,ప్రజా సంఘాల నాయకులుబొజ్జ చిన్న వెంకులు, లుర్దుమారయ్య,కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులుకొప్పులఅం జయ్య,గుడుగుంట్ల బుచ్చి రాములు, మర్రి వెంకటయ్య,పొడిచేటి వీరయ్య పాల్గొన్నారు.

## పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు మోదీ ఊడిగం

**ప్రజాపక్షం/మోటకొండూర్** : కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తూ పేదలపైన, కార్మి కులపైన, కర్ష కులపైన, వ్యవసాయ కూలీలపైన బారాలు మోపుతున్నారని తెలంగాణ రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మలు అన్నారు. ఈ నెల 19న జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమానికి ప్రజలు బారీగా హజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, కల్లూరి మల్లేశం, బోల్లు యాదగిరి, కేజికెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు, ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, సిఐటియు జిల్లా నాయకులు కొల్లూరి ఆంజనేయులు పాల్గొన్నారు.

## దేవరకొండను జిల్లాగా ప్రకటించాలి

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గాన్ని నూతన జిల్లా గా ప్రకటించాలని లంబాడిల ఐక్య వేదిక జిల్లా ఇంచార్జ్ కొర్ర నాగరాజునాయక్ శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజనులు అధికంగా ఉన్న దేవరకొండ నియోజకవర్గం చాలా వెనుకబడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేవరకొండ ను జిల్లా గా ప్రకటిస్తే గిరిజన యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని అన్నారు. తక్షణమే దేవరకొండను జిల్లాగా ఏర్పాటు చేయాలని అన్నారు.

## తీన్మార్ మల్లన్న జన్మదినం




**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత, ఎంఎల్సి తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలను శనివారం మండల కేంద్రంలోని విష్ణు కాంప్లెక్స్ వద్ద క్యూ న్యూస్ రిపోర్టర్ ఆడెపు సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేశారు. పేద ప్రజల ఆశాజ్యోతి తీన్మార్ మల్లన్న అని సతీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సైదులు, ఎర్ర యాదగిరి, సహదేవుడు, వెంకటయ్య, పరమేశ్, నాగరాజు, కర్నయ్య, రమేష్, పర్వతాలు, ముత్యాలు, శివ, ఈదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/నకిరేకల్ :** నకిరేకల్ మండలంలోని మోదీ నిగూడెం గ్రామానికి చెందిన వల్లందాస్ సోమయ్య అనారోగ్యంతో మృతి చెందగా,వారి పార్థివ దేహానికి బిఆర్ఎస్ మండల పార్టీ యూత్ అధ్యక్షులు పేర్ల కృష్ణ కాంత్ పూలమాలవేసి నివాళులర్పించి దహన సంస్కారాల నిమిత్తం రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు వలిశెట్టి శ్రీనివాస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వలిశెట్టి నాగయ్య, వార్డు మెంబర్ బరిశెట్టి నాగరాజు,నాయకులు పేర్ల మురళి,కుర్ర సైదులు,చుక్క యల్లయ్య,అనుముల శ్రీనివాస్ పాల్గొన్నారు.



## కిటికీలకు అద్దాల్లేవు.. బెడ్‌షీట్లు, బస్తాలే దిక్కు!

**నకిరేకల్ ఎస్‌సి హాస్టల్‌లో విద్యార్థుల అవస్థలు**




**ప్రజాపక్షం/నకిరేకల్** : నకిరేకల్ పట్టణంలోని మూసీ రోడ్డులో గల ప్రభుత్వ ఎస్‌సి బాలుర వసతి గృహంలో విద్యార్థులపరిస్థితిఅగమ్యగోచరంగా మారింది. గడ్డకట్టే చలిలో విద్యార్థులకు కనీస రక్షణ కరువైంది.హాస్టల్ గదుల కిటికీలకు ఉండాల్సిన అద్దాలు పగిలిపోవడంతో రాత్రివేళల్లో చలిగాలి నేరుగా గదుల్లోకి ప్రవేశిస్తోంది. దీంతో విద్యార్థులు తీవ్రఇబ్బందులు పడుతున్నారు.చలి తాకిడిని తట్టుకోలేక విద్యార్థులు గత్యంతరం లేని స్థితిలో తామువాడుకునేబెడ్‌షీట్లను,పాత సిమెంటు బస్తాలను కిటికీలకుఅడ్డుగాకట్టుకుంటున్నారు.చలిగాలి రాకుండా విద్యార్థులు పడుతున్నఈ పాట్లు చూస్తుంటే హాస్టల్ నిర్వహణ ఎంత అధ్వానంగా ఉందో అర్థమవుతోంది.రాత్రివేళల్లోచలికివణుకుతూ నిద్రలేనిగంటలుగడుపుతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.హాస్టల్ మరమ్మతుల కోసం ప్రభుత్వం ఇప్పటికే రూ.4లక్షల నిధులు మంజూరు చేసిందని,టెండర్ ప్రక్రియ కూడా పూర్తయిందని,త్వరలో మరమ్మతులు చేపడతామని వార్డెన్ తెలిపారు.

## జాతీయ రహదారిపై వాహనదారులకు తప్పని తిప్పలు



**ప్రజాపక్షం/చిట్యాలః** సంక్రాంతి పండుగకు ఆంధ్రకు తరలివెళ్ళిన హైదరాబాదీలకు తిరుగు ప్రయాణంలో తిప్పలు తప్పలేదు. 65వ నెంబర్ జాతీయ రహదారి వాహనాలతో నిండు కుండలా మారిపోయింది. ముఖ్యంగా చిట్యాల పట్టణంలో, మండలంలోని పెద్దకాపర్తి గ్రామం దగ్గర రోడ్డు పనులు నడుస్తున్న కారణంగా రహదారిపై పెద్ద సంఖ్యలో ట్రాఫిక్ నిలిచిపోయింది. పండుగ సంబురాలను ముగించుకుని తమ గమ్య స్థానాలకు చేరుకుంటున్న నేపథ్యంలో వాహనదారులు, ప్రయాణీకులు అనేక ఇబ్బందులకు గురయ్యారు. ప్రధాన రహదారితో పాటుగా, సర్వీస్ రోడ్డు కూడా వాహనాలతో నిండి పోయింది. జిల్లా పోలీస్ యంత్రాంగం ముందస్థు చర్యలు తీసుకోవడం, చిట్యాల గుండా కాకుండా ఇతర మార్గాలను వాహనదారులు ఎంచుకోవాలని రూట్ మ్యాప్‌లతో ప్రచారం చేసినప్పటికి ఏ మాత్రం ఫలితం లేకుండా పోయింది. విజయవాడ, గుంటూరు నుండి వచ్చే వారు కోదాడ, నార్కట్‌పల్లి, చిట్యాల రూట్‌నే ఎన్నుకోవడంతో మరింత ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. ట్రాఫిక్‌లో అంబులెన్స్‌లు చిక్కుకొని అందులోని రోగులు ప్రాణాపాయ స్థితిని ఎదుర్కొన్నారు. మామూలు రోజుల్లోనే నిత్యం ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతుండగా, పండుగ సందర్భంగా వాహనాల రద్దీ ఉండటంలో ఆశ్చర్యమేముంది.

## సిఎం కప్ పోటీల విజయవంతానికి సమన్వయంతో పనిచేయాలి




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** సీఎం కప్ పోటీలు విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా పరిషత్ సీఈవో బి. శ్రీనివాసరావు అన్నారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీడీవో,ఎంఈఓ,పిడిలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ నెల 17వ నుంచి సీఎం కప్ పోటీలు జిల్లాలో ఘనంగా ప్రారంభం కానున్నాయని తెలిపారు.గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను గుర్తించి వారి ప్రతిభను రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే విధంగా తయారు చేసుకోవాలని ఎంపీడీవోస్ ఎంఈఓ,పిడిలను కోరారు.పోటీల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని, క్రీడాకారులకు అవసరమైన మైదానాలు,వసతులు,తాగునీరు,వైద్య సదుపాయాలు సిద్ధం చేయాలని అన్నారు.శాంతిభద్రతల పరంగా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టాలని,ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొని తమ విభాగాలకు సంబంధించిన ఏర్పాట్లపై వివరాలు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి బిక్షపతి, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి అక్బర్ అలీ,ఎంపీడీవోలు,ఎంఈవోలు పిడి లు పాల్గొన్నారు.

## పోచంపల్లి మున్సిపాలిటీ రిజర్వేషన్‌లతో మారుతున్న సమీకరణాలు



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : త్వరలో జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించిన పోచంపల్లి మున్సిపాలిటీ చైర్మన్ వార్డు మెంబర్లకు రిజర్వేషన్లు ఖరారు చేసిన నేపథ్యంలో పార్టీ అభ్యర్థుల్లో వేగంగా సమీకరణాలు మారుతున్నాయి. ముఖ్యంగా చైర్మన్‌కు పోటీ చేసే అభ్యర్థులు జనరల్ కేటగిరి కావడంతో ఆశావహుల్లో కొత్త ఆశలు చిగురుస్తున్నాయి. అధికార ప్రతిపక్ష పార్టీ నాయకులు అనుకున్నది ఒకటైతే రిజర్వేషన్లు మరో రకంగా రావడంతో కొన్ని వార్డుల్లో అభ్యర్థులు కరువయ్యారు. చైర్మన్ పదవిని జనరల్‌కు కేటాయించడంతో పోరు రసవత్తరంగా ఉంటుందని అంటున్నారు విశ్లేషకులు. శనివారం ప్రకటించిన రిజర్వేషన్లు వార్డుల వారీగా 1 బీసీ మహిళ, 2 ఎస్సీ జనరల్, 3 జనరల్, 4 జనరల్, 5 బీసీ జనరల్, 6 జనరల్ మహిళ, 7జనరల్ మహిళ,8 ఎస్టీ జనరల్,9 బీసీ మహిళ, 10 జనరల్ మహిళ, 11 జనరల్, 12 బీసీ జనరల్, 13 జనరల్ మహిళ గా ఖరారు చేశారు. ఇక నోటిఫికేషన్ తరువాయి. వాటిల్లోకి కేటాయించిన రిజర్వేషన్లు కూడా మారడంతో కొన్ని వార్డుల్లో అనుకోని విధంగా అభ్యర్థులు ఎవరో నిర్ణయం తీసుకోలేకపోయారు. వ్యూహ ప్రతి వ్యూహాలు ఇప్పటికే మొదలయ్యాయి. చాప కింద నీరులా రెబల్ అభ్యర్థులతో బెడద ఉండనే ఉంది.



## కల్పన,గీతల మరణం బాధాకరం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** : సూర్యాపేట జిల్లా,తుంగతుర్తి నియోజకవర్గం,అర్వపల్లి రోడ్డు ప్రమాదంలో మరణించిన నల్లగొండ ఉపాధ్యాయులు కల్పన,గీతల మరణం బాధాకరమని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి అన్నారు. శనివారం మంత్రి నల్లగొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పోస్ట్ మార్టం వద్ద కల్పన,గీతల పార్థివ దేహాలను సందర్శించి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి కల్పన, గీతల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సంతోషంగా సంక్రాంతి పండుగ జరుపుకొని పాఠశాలకు వెళుతూ రోడ్డు ప్రమాదంలో కల్పన ,గీతలు దుర్మరణం పాలు కావడం బాధాకరమన్నారు. వారి కుటుంబానికి వారి మరణం తీరనిలోటు అని అన్నారు. జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

## భావోద్వేగాల స్థిరత్వంతోనే విద్యాభివృద్ధి



**ప్రజాపక్షం/కోదాడ:** భావోద్వేగాల స్థిరత్వం, నియంత్రణకు చెలిమితో తోడ్పడుతుందని, ఉపాధ్యాయులకు చెలిమి ప్రొగ్రాంతోనే విద్యార్థుల మానసిక పరివర్తన, విద్యాభివృద్ధికి తోడ్పడుతుందని మండల విద్యాధికారి సలీంషరీఫ్ అన్నారు. శనివారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు చెలిమి (చిల్డ్రన్స్ హ్యాపినెస్‌తో సోషల్ ఎమోషనరల్ లెర్నింగ్ అండ్ మైండ్ ఫుల్‌నెస్) అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందిన చెలిమి కోఆర్డినేటర్ పాఠశాల ఉపాధ్యాయులు బడుగుల సైదులు చెలిమి కార్యక్రమ విషయాల పట్ల ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. విద్యార్థుల భావోద్వేగాలను ప్రత్యేక కౌన్సిలింగ్ ద్వారా అభివృద్ధి చేయవచ్చుని, విద్యార్థుల్లో మానసిక పరివర్తనకు చెలిమి తోడ్పడుతుందని అన్నారు.

## బహిరంగ సభను విజయవంతం చేయాలి




**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** నేడు సిపిఐ శత వసంతాల సందర్భంగా ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం హుజూర్‌నగర్‌లో ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిజాన్ని కాపాడుకోవడం అంటే ప్రతి ఒక్కరు తమని తాము కాపాడుకోవడమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, దేవరం మల్లేశ్వరి, జడ శ్రీనివాస్, కొప్పోజు సూర్యనారాయణ, జక్కుల రమేష్, యల్లావుల రమేష్, మామిడి వెంకయ్య, జడ వెంకన్న, చెన్నబోయిన సైదులు, గౌతమ్ పాల్గొన్నారు.

## నర్సరీని ప్రారంభించిన సర్పంచ్

**ప్రజాపక్షం/చివ్వెంల :** మండలంలోని గుంజలూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ బొల్లికొండ సైదులు శనివారం నర్సరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీలో పెంచిన మొక్కలను గ్రామంలోని ప్రతి కుటుంబం తమ తమ స్వస్థలాల్లో నాటి వాటిని సంరక్షిస్తూ పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దొనకొండ పావని మహేష్, పెదపోలు వీరయ్య గౌడ్, కొప్పు సైదులు, గ్రామ కార్యదర్శి శ్రావణి, ఫీల్డ్ అసిస్టెంట్ సిలువేరు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్ చైర్మన్ పీఠం బిసిలకే... నేరేడుచర్ల జనరల్..

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్ మున్సిపాలిటి చైర్మన్ పీఠం ఎట్టకేలకు బిసి జనరల్‌కు ఖరారు అయింది. శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి మున్సిపాలిటిలకు కేటాయించబడిన రిజర్వేషన్ల ప్రకారం బిసి, ఎస్సీ, ఎస్టీ జనరల్ మున్సిపాలిటిలను రిజర్వేషన్ల ప్రకారం ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. అందులో భాగంగా సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మున్సిపాలిటి చైర్మన్ పీఠం బిసి జనరల్‌గా కేటాయించబడటంతో పలువురు బిసి నేతలకు ఊరటనిచ్చింది. మున్సిపల్ చైర్మన్ పీఠం బిసి జనరల్‌గా రావడంతో బిసి నేతలు టిక్కెట్ దక్కుంచుకునేందుకు నిమగ్నమయ్యారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఉన్నటువంటి హుజూర్‌నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటిలకు హుజూర్‌నగర్ బిసి జనరల్ కాగా, నేరేడుచర్ల మున్సిపాలిటి జనరల్ అయింది. అలాగే హుజూర్‌నగర్ మున్సిపాలిటి పరిధిలో ఉన్నటువంటి 28 వార్డులలో జనరల్ బిసి, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ల ప్రకారం కేటాయించబడిన వార్డుల వివరాలు 1వ వార్డు జనరల్ మహిళ, 2వ వార్డు జనరల్ మహిళ, 3వ వార్డు బిసి మహిళ, 4వ వార్డు జనరల్ మహిళ, 5వ వార్డు బిసి మహిళ, 6వ వార్డు జనరల్ మహిళ, 7వ వార్డు బిసి జనరల్, 8వ వార్డు జనరల్ మహిళ, 9వ వార్డు జనరల్, 10వ వార్డు బిసి జనరల్, 11వ వార్డు జనరల్, 12వ వార్డు ఎస్సీ జనరల్, 13వ వార్డు ఎస్సీ మహిళ, 14వ వార్డు ఎస్సీ మహిళ, 15వ వార్డు ఎస్‌టి జనరల్, 16వ వార్డు జనరల్ మహిళ, 17వ వార్డు జనరల్ మహిళ, 18వ వార్డు జనరల్, 19వ వార్డు బిసి జనరల్, 20వ వార్డు బిసి జనరల్, 21వ వార్డు బిసి జనరల్, 22వ వార్డు బిసి మహిళ, 23వ వార్డు జనరల్ మహిళ, 24వ వార్డు జనరల్, 25వ వార్డు జనరల్, 26వ వార్డు బిసి మహిళ, 27వ వార్డు జనరల్, 28వ వార్డు ఎస్సీ జనరల్‌గా రిజర్వేషన్లు ఖరార్ అయ్యాయి.

**నేరేడుచర్ల మున్సిపాలిటి పరిధిలోని వార్డుల వివరాలు..**

1వ వార్డు ఎస్టీ జనరల్, 2వ వార్డు జనరల్ మహిళ, 3వ వార్డు జనరల్, 4వ వార్డు జనరల్ మహిళ, 5వ వార్డు ఎస్సీ జనరల్, 6వ వార్డు జనరల్, 7వ వార్డు జనరల్ మహిళ, 8వ వార్డు జనరల్ మహిళ, 9వ వార్డు ఎస్సీ జనరల్, 10వ వార్డు ఎస్సీ మహిళ, 11వ వార్డు బిసి మహిళ, 12వ వార్డు బిసి జనరల్, 13వ వార్డు బిసి జనరల్, 14వ వార్డు జనరల్ మహిళ, 15వ వార్డు జనరల్‌గా రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి.

## జనరల్ మహిళకు చిట్యాల పీఠం

**ప్రజాపక్షం/చిట్యాల:** నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి ఎన్నికల కోసం చైర్‌పర్సన్ స్థానం జనరల్ మహిళకు రిజర్వ్ చేయబడింది. శనివారం రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్ల ప్రక్రియను విడుదల చేసింది. ఎస్‌సి కేటగిరిలో 1వ వార్డు జనరల్, 3వ వార్డు మహిళకు, ఎస్‌టి కేటగిరిలో 4వ వార్డు జనరల్, బిసి కేటగిరిలో 2వ వార్డు మహిళకు, 6, 10 వార్డులు జనరల్‌కు, అన్ రిజర్వ్‌డ్ స్థానాలకు గాను 5, 7, 11, 12 వార్డులు మహిళలకు, 8, 9 వ వార్డులు జనరల్ అభ్యర్థులకు కేటాయించారు.

## చట్టానికి లోబడి నడుచుకోవాలి



**ప్రజాపక్షం/చింతలపాలెం :** ప్రతి ఒక్కరూ చట్టానికి లోబడి నడుచుకోవాలని, చట్టంపై నమ్మకం కలిగి ఉండాలని జిల్లా ఎస్‌పి కె నరసింహా అన్నారు. శనివారం మండలంలోని తమ్మారం గ్రామంలో శుక్రవారం జరిగిన దాడి ఘటనకు సంబంధించి గ్రామస్తులతో, బాధితుల కుటుంబ సభ్యులతో మాట్లాడారు. దాడికి పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన కేసులు నమోదు చేశామని శిక్షలు పడేలా పటిష్టంగా పనిచేస్తామన్నారు. చట్టంపై నమ్మకం ఉంచి సహనంతో ఉండాలని ప్రతికారంతో పరస్పర దాడులు చేసుకోవద్దని సూచించారు. నిందితులు ఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదని వారికి త్వరలో శిక్షలు పడేలా కఠినంగా దర్యాప్తు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ డివిజన్ డిఎస్‌పి శ్రీనివాసరెడ్డి, మునగాల సిఐ రామకృష్ణారెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, ఎస్ఐ సందీప్, పరమేష్, నవీన్ సిబ్బంది ఉన్నారు.

## సిపిఐ(ఎం) సీనియర్ నాయకుడు నరసింహారెడ్డి మృతి

**ప్రజాపక్షం/నకిరేకల్ :** సిపిఐ(ఎం) సీనియర్ నాయకుడు, నకిరేకల్ మాజీ ఉపసర్పంచ్,నీటి సంఘం మాజీ చైర్మన్, రైతు సంఘం నాయకుడు యాట నరసింహారెడ్డి(85)అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. చివరి శ్వాస వరకు కమ్యూనిస్టు పార్టీ ఎర్రజెండాను ఆదర్శంగా మోస్తూ,మార్క్సిస్టు సిద్ధాంతాలను ఆచరణలో నిలిపిన అంకితభావ నాయకుడిగా ఆయనకు గుర్తింపు ఉంది. సిపిఎం నాయకుడిగా పార్టీ బలోపేతానికి,రైతు సంఘం నాయకుడిగా రైతుల సమస్యల పరిష్కారానికి,ప్రజాప్రతినిధిగా ప్రజల మౌలిక అవసరాల కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం. పేదలు,రైతులు,కార్మికుల పక్షాన నిరంతరం పోరాడిన యాట నరసింహారెడ్డి మృతి సిపిఎంకి, ఎర్రజెండా ఉద్యమానికి తీరని లోటుగా పార్టీ శ్రేణులు తెలిపారు.

## ఆశా కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలి



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** ఆశా కార్యకర్తలు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ బిపి, షుగర్ పరీక్షలు క్రమం తప్పకుండా చేయిస్తూ మందులు ఇప్పించాలని వైద్యాధికారి వి.నరేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జన ఆరోగ్య సమితి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నూతనంగా ఎన్నుకోబడిన గ్రామ సర్పంచులను ఆయన ఘనంగా సన్మానించారు. అదే విధంగా ఆశా కార్యకర్తలకు చీరెలను పంపిణీ చేశారు. ఈ జన ఆరోగ్య సమితి కార్యక్రమం రాయిని గూడెం, తాళమల్లాపురం, కల్మల్‌పల్లి, అబ్బిరెడ్డి గూడెం ఆయుస్మాన్ ఆరోగ్య మందిర సెంటర్‌లో నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ స్రవంతి, ఎంపీడీవో సరోజ, మండల విద్యాధికారి చత్రునాయక్, ఎంపివో జాంగీర్, హెల్త్ సూపర్‌వైజర్ ఎన్. అంజయ్యగౌడ్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ధరణి, ఎఎన్‌ఎం లు కవిత, అంజలి, ఆశా కార్యకర్తలు అంజమ్మ, ఉమ, సైదమ్మ, కోటేశ్వరి, ఉపేంద్ర, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి



**ప్రజాపక్షం/నూతనకల్ :** మండలంలోని అలుగునూరు గ్రామానికి లింగంపల్లి ఎక్స్ రోడ్డు నుండి పెదనెమిల గ్రామం వరకు గ్రామ సడక్ యోజన నిధుల ద్వారా జరిగే రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ అధికారులను ఆదేశించడంతో రోడ్డును ఎస్‌సితఈ, డిఈ, ఏఈలు ఇటీవల పరిశీలించారు. రోడ్డు పనులు పూర్తి చేయుటకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేసినట్లు వారం రోజుల్లో రోడ్డు పనులు ప్రారంభించనున్నట్లు అధికారులు తెలిపారు. గత వర్షాకాలంలో తీవ్ర వర్షాలతో రోడ్డు చాలా ఇబ్బందిగా మారిన తరుణంలో ఎమ్మెల్యే తన సొంత నిధులతో కంకర, మట్టిపోయించి గ్రామ ప్రజలకు ఇబ్బంది కలగకుండా చేశారని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి అధికారులకు తెలియజేయడంతో పాటు రోడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ప్రయాణ ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు.

## గ్రామ అభివృద్ధికి కృషి



**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్:** మండల పరిధిలో తునికినూతల తండా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని నూతన సర్పంచ్ సలహాదారుడు జటావత్ బోడకా నాయక్ శనివారం అన్నారు.ఈ సందర్భంగా వారు ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు గ్రామంలో అభివృద్ధి పనులను చేపడుతూ గత ఐదు రోజుల నుండి ఊరి బయట నుండి ఊరి చివరకు మూడు కిలోమీటర్ల వరకు జెసిబి తో రోడ్లకు, ఇరువైపులా ఉన్న కంపచెట్లను, మురికి కుంటలను తొలగించామని అన్నారు.

## అయోధ్య రెడ్డి చొరవతో కోతుల సమస్యకు శాశ్వత పరిష్కార చర్యలు



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో గత కొంతకాలంగా కోతుల బెడద కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇళ్లపైకి దూసుకురావడం, పంటలను నాశనం చేయడం, పిల్లలు, వృద్ధులను భయభ్రాంతులకు గురి చేయడం వంటి అనేక సమస్యలతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్న సమస్యను పూర్తిగా నిర్మూలించే దిశగా తెలంగాణ రాష్ట్ర ఆర్థిక కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారని, నేటి నుండి కోతులను పట్టే కార్యక్రమాన్ని ప్రారంభింపజేసి ప్రజల ఇబ్బందులను గుర్తించి, శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టినందుకు తుర్కపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం తరపున, గ్రామ సర్పంచి సోమల్ల వెంకటేష్, ఉపసర్పంచ్ పల్లె నరేష్ గౌడ్, తుర్కపల్లి గ్రామ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. కోతులను పట్టే సమయంలో అధికారులు, సిబ్బందికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ, ఎలాంటి అవరోధాలు కలగకుండా సహకరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో కోతుల సమస్యతో బాధపడుతున్న ప్రజలకు ప్రభుత్వం ద్వారా విముక్తి చేయించాలని ప్రజలు కోరారు.

## ఐద్వా జాతీయ మహాసభలకు మహిళలు తరలిరావాలి




**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ఈనెల 25 నుండి 28 వరకు హైదరాబాద్ నగరంలో జరుగనున్న ఐద్వా 14వ జాతీయ మహాసభల ప్రారంభ రోజు 25వ తేదీన నిర్వహించనున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా స్థానిక దొడ్డి కొమరయ్య భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన మల్లు లక్ష్మి,యువతీ యువకులు దేశ భవిష్యత్తు భరించాల్సిన బాధ్యత ఉన్నదని,వారికి సరైన మార్గదర్శనం కోసం మహిళా సంఘం వివిధ ఉద్యమాలు, పోరాటాలు నిర్వహిస్తున్నదని పేర్కొన్నారు. విద్యపై దృష్టి పెట్టాలని,మత్తు పదార్థాలుమద్యపానం వంటి చెడు అలవాట్లను విడనాడాలని యువతకు పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి, అధ్యక్షురాలు పోలెపోయిన వరలక్ష్మి,రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండ అనురాధ,జిల్లా ఉపాధ్యక్షురాలు జిట్టా సరోజ,తుమ్మల పద్మ పాల్గొన్నారు.

## మొబైల్ యాప్‌లో యూరియా బుకింగ్

**ప్రజాపక్షం/చింతపల్లి :** యూరియా కోసం రైతులు ఎరువుల దుకాణాల వద్ద బారులు తీరాల్సిన అవసరం లేదని, రైతులకు అవసరమైన యూరియాను ఫర్టిలైజర్ బుకింగ్ అనే ఆన్లైన్ మొబైల్ యాప్ ద్వారా బుక్ చేసుకోవచ్చని మండల వ్యవసాయ అధికారిని శ్రావణకుమారి తెలిపారు. రైతులకున్న సాగుభూమి ప్రకారం యూరియా తీసుకోవచ్చని, కౌలు రైతులు భూమి యాజమాని వివరాలు నమోదు చేసి యూరియా పొందవచ్చన్నారు. రైతులు యాప్ లో తమకు నచ్చిన డీలర్‌ని ఎంచుకొని బుక్ చేసుకొని, ఐడితో పాటు, రైతు పాసుబుక్, ఆధార్ కార్డు తీసుకొని డీలర్ దగ్గర యూరియా పొందవచ్చని ఆమె తెలిపారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వ పథకాలు లబ్ధి సులభంగా పొందటానికి ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలని ఆమె కోరారు.

## స్థలాలపై అవగాహన



**ప్రజాపక్షం/మోతె :** మండల పరిధిలో జాతీయ రహదారిపై ఉన్న బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రజలకు, ఉద్యోగులకు రోడ్డు భద్రత కమిటీలకు ఎస్ఐ అజయ్ కుమార్ శనివారం అవగాహన కల్పించారు. తరచుగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్న ప్రాంతంలో పోలీసు చర్యలు చేపట్టి బ్లాక్ స్పాట్‌గా గుర్తించి మళ్ళీ ప్రమాదాలు సంభవించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. రోడ్లపై సూచిక బోర్డులను వాహనదారులు గమనించేలా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రోడ్డు భద్రత కమిటిలు గ్రామాలలో పౌరులకు అవగాహన కల్పించాలని కోరారు.

## వన నర్సరీలపై ప్రత్యేక దృష్టి



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మండలాలలో నిర్వహిస్తున్న వన నర్సరీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, సిబ్బంది ఇప్పటి నుండి మొక్కలు పెంచితేనే రాబోయే వర్షకాలంలో చెట్లు ఏపుగా ఎదిగి మొక్కలు నాటేందుకు అనుకూలంగా ఉంటాయని కోదాడ ఎపిడి బిఆర్ యామిని అన్నారు. శనివారం మండలంలోని అప్పన్నపేట, గరిడేపల్లి, ఎల్‌బి నగర్, కోదండరామపురం గ్రామాల్లోని వన నర్సరీలను, రైతులు ఏర్పాటు చేసుకున్న పశువుల షెడ్లను ఆమె సందర్శించారు. నర్సరీలలో మొక్కలు పెంపకంపై నిర్లక్ష్యం వహించవద్దని, నాణ్యమైన మొక్కలను అందించే విధంగా నర్సరీలను తీర్చిదిద్దాలని సూచించారు. ఎంపిడివో సరోజ, సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య, ఎంపివో ఇబ్రహీం, ఏపీవో సురేష్, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



## యూనిఫాం పంపిణీ

ప్రజాపక్షం/అర్వపల్లి : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అర్వపల్లిలో శనివారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో జన ఆరోగ్య కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు అందించే సేవలను నూతన సర్పంచులకు తెలిపారు. అనంతరం ఆశా కార్యకర్తలకు యూనిఫాం చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీకాంత్, సర్పంచులు చిల్లంచర్ల విద్యాసాగర్, బింగి కృష్ణమూర్తి, కర్నాటి వెంకన్న, బొడ్డు ఇందిర, కుంటిగొర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడంలో విఫలం



ప్రజాపక్షం/నూతనకల్ : మండలంలోని చిల్పకుంట్ల గ్రామంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు), ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా అమరుల స్మారకార్థం నిర్వహించిన గ్రామీణ క్రీడా పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గంట నాగయ్య, కునుకుంట్ల సైదులు, ఉదయ్, గిరి, కిరణ్, రంగారెడ్డి, మధు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్ల సవరణ చట్టాన్ని రద్దు చేయాలి

ప్రజాపక్షం/తుర్కపల్లి : కేంద్రంలోని బిజెపి మోదీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తూ పేదలపైన, కార్మికులపైన, కర్షకులపైన, వ్యవసాయ కూలీలపైన భారాలు మోపు తున్నారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ, విమర్శించినారు. ఇప్పటికైనా లేబర్ కోడ్స్, విబి జి రామ్ జి చట్టం, జాతీయ విత్తన చట్టం, విద్యుత్తు సవరణ బిల్లును వెంటనే మోడీ ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు, సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, కల్లూరి మల్లేశం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల స్వీకరణ

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: పట్టణంలో పేదల నుంచి ఇందిరమ్మ ఇండ్ల, డబుల్‌బెడ్‌రూమ్‌లకై దరఖాస్తులను స్థానిక సబ్ కలెక్టర్ సిబ్బంది నాలుగు కౌంటర్లను పెట్టి స్వీకరించారు. మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలోని 48 వార్డులకు ఒక్కొక్క కౌంటర్‌లో 12 వార్డుల దరఖాస్తుదారుల నుంచి దరఖాస్తులను తీసుకున్నారు. తీసుకున్న దరఖాస్తులను అర్హులుగా గుర్తించాలని మున్సిపల్ కార్యాలయానికి పంపగా వారు పరిశీలించారు. మొత్తంమీద దరఖాస్తు స్వీకరణపై అటు బీజేపీ, బీఆర్ఎస్ విమర్శిస్తూ ఫిర్యాదు చేస్తున్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులకు గొంగిడి పరామర్శ

ప్రజాపక్షం/మోటకొండూర్ : మోటకొండూరు మండల కేంద్రానికి చెందిన వడ్డెబోయిన శ్రీనివాస్ దశదినకర్మలో మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి పాల్గొని శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ఎస్సీకి రిజర్వ్ చేసిన వార్డును తరలింపుతో బెదిరే ప్రసక్తే లేదు పోటీకి సిద్ధం

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : పోచంపల్లి మున్సిపాలిటీ ఎన్నికలకు చైర్మన్ కౌన్సిలర్లకు పోటీ చేసే అభ్యర్థుల రిజర్వేషన్ శనివారం ఖరారు చేసిన నేపథ్యంలో ఎస్సీకి రిజర్వేషన్ చేసిన సీటును నాలుగో వార్డ్ నుండి రెండో వార్డుకు తరలించడంతో ఎస్సీ సామాజిక వర్గానికి ఘోర అన్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ టౌన్ సెక్రటరీ ఆశావాహులు కుక్క కుమార్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూనే జనరల్‌కు రిజర్వ్ చేశారు. కాబట్టి వెనక్కి తగ్గేదే లేదంటూ పోటీలో నిలబడడం ఖాయమని అన్నారు. నాలుగో వార్డులో ఎక్కువ భాగం ఎస్సీ జనాభా ఉన్నందున గతంలో తాను ఒకసారి ఎంపీటీసీ రెండోసారి కౌన్సిలర్ కి ఈ వార్డు నుండి పోటీ చేసి ఓడిపోయానని జనరల్ కేటగిరికి కేటాయించిన కూడా తను పోటీకి సిద్ధమేనని సవాల్ విసిరారు. ఈసారి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, ఎమ్మెల్యే, ఎంపీ గెలవడంతో తాను నాలుగో వార్డ్ నుంచి ఎస్సీ అభ్యర్థిగా 100 శాతం గెలిచే అవకాశం ఉన్నందున అన్ని వనరులను సమకూర్చుకొని క్యాడర్‌ను బలపరుచుకొని బరిలోకి దిగేందుకు సిద్ధపడ్డానని తాజాగా మారిన వార్డుల బదిలాయింపుతో భయపడేది లేదని నాలుగో వార్డ్ నుండే కచ్చితంగా పోటీ చేసి గెలిచి తీరుతానని ధీమా వ్యక్తం చేశారు.

## దళిత సర్పంచ్‌లకు సన్మానం

ప్రజాపక్షం/దేవరకొండ; ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో దళిత సర్పంచ్‌లకు, ఉప సర్పంచ్‌లకు శనివారం సన్మానించారు. ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ నాయకత్వంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో స్థానిక ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లను మాదిగ, మాల నాయకులకు దేవరకొండ నియోజకవర్గ ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య



అతిథులుగా నల్గొండ జిల్లా ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు రామంజి సైదులు, రాష్ట్ర నాయకులు వెంకటయ్య, రాష్ట్ర కన్వీనర్ యేసయ్య, నియోజకవర్గ ఇంచార్జి సహదేవుడు, పట్టణ అధ్యక్షులు ప్రభు, జిల్లా కార్యదర్శి యాదగిరి, మండల అధ్యక్షులు యాదగిరి పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాపక్షం/చింతపల్లి : గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తీదేడు గ్రామంలో డంపింగ్ యార్డ్ వద్ద ఉన్న చెత్తను జెసిబి సాయంతో శనివారం తొలగించడం జరిగింది. అదే విధంగా గ్రామంలో ఉన్న పిచ్చి చెట్లను తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ స్వప్న శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల సహకారంతో గ్రామంలో ఉన్న సమస్యలను దశల వారీగా పరిష్కారిస్తానని ఆమె తెలిపారు. ఉప సర్పంచ్ వెంకటయ్య, రమణారావు, పార్వతమ్మ, యాదగిరి, కృష్ణగౌడ్, అలివేలు, సోమయ్య, కళమ్మ, ముత్తయ్య పాల్గొన్నారు.

## చెక్కు అందజేత

ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం : మండలంలోని కోతులపురం గ్రామానికి చెందిన ఇరిగదిండ్ల రాజు రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్య ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ద్వారా మంజూరైన రూ.57 వేలు చెక్కును సర్పంచ్ కురుమిద్దె వినోద శ్రీనివాస్ రాజుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో



సిపిఐ మండల కార్యవర్గ సభ్యుడు పొట్ట శంకరయ్య, సీపీఐ శాఖ కార్యదర్శి మహేష్, కొత్త కృష్ణ, శేఖర్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు

ప్రజాపక్షం/పెన్‌పహాడ్ : తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలోని టీఆర్‌పి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యగ్గడి మురళి, నరహరి, మామిడి శోభన్, యల్లావుల కోటేష్, మధువర్మ, యగ్గడి రంగయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సాయం

ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణానికి చెందిన ఆటో డ్రైవర్ గుండె గళ్ళ శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు జై భీమ్ డ్రైవర్స్ వెల్ఫేర్ సొసైటీ తరపున వారి దశదినకర్మకు 75 కిలోల బియ్యం, 15 కిలోల మంచినూనె కేవీ స్కూల్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గాయపాక పరమేశ్వర్, ఉపాధ్యక్షులు తూముకుంట వెంకటేష్, సంతోష్ కుమార్ పాల్గొన్నారు.





## క్రికెట్ పోటీల్లో విజేత పొనుగోడు

ప్రజాపక్షం/గరిడేపల్లి: మండల పరిధిలోని పొనుగోడు గ్రామలో నిర్వహించిన జిల్లాస్థాయి క్రికెట్ పోటీల్లో పొనుగోడు గ్రామానికి చెందిన జట్టు విజేతగా నిలిచింది. గెలుపొందిన పిసిసి పొనుగోడు జట్టుకు ప్రథమ బహుమతి జెపిఆర్ ఫౌండేషన్ దాత శ్రీనివాసరెడ్డి అందించిన 30,016 రూపాయలను, షీల్డ్‌ను సర్పంచ్ కటికం వేణు, ఉప సర్పంచ్ అరవింద్‌రెడ్డిలు శనివారం అందజేశారు. ద్వితీయ బహుమతిని పొనుగోడుకు చెందిన జట్టు విజయం సాధించగా కెజి ఫౌండేషన్ దాత సర్పంచ్ 20వేలతో పాటు నగదును అందజేశారు. తృతీయ బహుమతిని మినివర్మ జట్టు గెలుచుకోగా, నాల్గవ బహుమతిని మల్లారెడ్డిగూడెం విజయం సాధించగా, ఐదవ బహుమతి మునగాలకు చెందిన క్రికెట్ జట్టు గెలుచుకుంది.

## చండూరు మున్సిపల్ చైర్మన్ రిజర్వేషన్ జనరల్‌కు కేటాయింపు

ప్రజాపక్షం/చండూరు: నల్లగొండ జిల్లాలోని చండూరు మున్సిపాలిటీ చైర్మన్‌తో పాటు మున్సిపాలిటీలో ఉన్న 10 వార్డులకు రిజర్వేషన్‌లను శనివారం అధికారులు ఖరారు చేశారు. చండూరు మున్సిపాలిటీ చైర్మన్ పదవిని జనరల్ కు కేటాయించగా మున్సిపాలిటీలో ఉన్న మొత్తం 10 వార్డులలో 1వ వార్డు జనరల్ మహిళ , 2వ వార్డు ఎస్సీ జనరల్, 3వ వార్డు జనరల్ మహిళ, 4వ వార్డు జనరల్ మహిళ , 5వ వార్డు ఎస్టీ జనరల్, 6వ వార్డు బిసి జనరల్, 7వ వార్డు జనరల్ మహిళ , 8వ వార్డు జనరల్, 9వ వార్డు బిసి మహిళ, 10వ వార్డు బిసి జనరల్‌కు కేటాయించారు. చైర్మన్ పీఠం జనరల్‌కు కేటాయించడంతో చైర్మన్ పదవి కోసం ఆశావాహుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది.

## దేవరకొండ మునిసిపాలిటీ రిజర్వేషన్‌ల ఖరారు

### చైర్మన్ పదవి (బిసి) మహిళకు కేటాయింపు

ప్రజాపక్షం/దేవరకొండ; దేవరకొండ మునిసిపాలిటికి త్వరలో జరగబోయే ఎన్నికలకు వార్డుల వారీగా రిజర్వేషన్లు శనివారం ఖరారయ్యాయి. 1వ వార్డు జనరల్ మహిళ, 2వ వార్డు ఎస్సీ జనరల్, 3వ వార్డు ఎస్సీ మహిళ, 4వ వార్డు జనరల్, 5వ వార్డు జనరల్ మహిళ, 6వ వార్డు జనరల్, 7వ వార్డు బిసి జనరల్, 8వ వార్డు ఎస్టీ జనరల్, 9వ వార్డు జనరల్ మహిళ, 10వ వార్డు జనరల్ మహిళ, 11వ వార్డు బిసి జనరల్, 12వ వార్డు ఎస్టీ మహిళ, 13వ వార్డు జనరల్ మహిళ, 14వ వార్డు జనరల్ మహిళ, 15వ వార్డు బిసి మహిళ, 16వ వార్డు ఎస్టీ జనరల్, 17వ వార్డు జనరల్, 18వ వార్డు జనరల్, 19వ వార్డు బిసి జనరల్, 20వ వార్డు బిసి మహిళలకు కేటాయించినట్లు దేవరకొండ మునిసిపల్ కమిషనర్ వై. సుదర్శన్ తెలిపారు.

## 35 వార్డులకు రిజర్వేషన్లు ఖరారు

ప్రజాపక్షం/భువనగిరి రూరల్ : భువనగిరి పట్టణంలో ఉన్న 35 వార్డులకు శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అధికారికంగా రిజర్వేషన్లను ఖరారు చేశారు. ఇందులో భాగంగా ఎస్సీ ఉమెన్ 2, ఎస్సి జనరల్ 3, బీసీ జనరల్ 6, బీసీ మహిళ 5, జనరల్ మహిళా 10, జనరల్ 8 రిజర్వేషన్, ఎస్టీ జనరల్ 01గా ఖరారు చేశారు. అలాగే మున్సిపల్ చైర్మన్ రిజర్వేషన్‌ను జనరల్ మహిళాగా ఖరారు చేశారు.

## చెక్కుల పంపిణీ



ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రంలో 22 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు వరం లాంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పి.శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో ప్రమోద్ కుమార్, నారాయణపురం సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, ఆయా గ్రామాల సర్పంచులు, ఆర్‌ఐ జుబేరుద్దీన్, జిపిఓలు రాజు, వెంకన్న, రాధా తదితరులు పాల్గొన్నారు.